




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 20 జూన్ 2025


## అభివృద్ధి ధ్యేయంగా నూతన లింకు రోడ్డులను కలిపి రింగ్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలో గత కొన్ని రోజుల క్రితం ఫార్మేషన్ రోడ్డు పనులను శంకుస్థాపన చేసి గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని కరస్ గుత్తి రోడ్ దగ్గరలో పట్టణం చుట్టూ లింకు రోడ్లను కలిపి రింగురోడ్డు పనులను ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ అలీ, నాయకులు రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి, రామ కృష్ణ శంకర్ ముదిరాజ్, కిషన్ నాయక్ బి.రాజు, శ్రీకాంత్ రెడ్డి, ఆకాష్ రావు పాటిల్ వెంకట్ నాయక్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .





## రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలి - తహసిల్దార్ ప్రభులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: రైతులు ఎలాంటి భూ సమస్యలు ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని న్యాల్కల్ మండలం ఖలీల్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో తాహసిల్దార్ ప్రభులు, గిర్ధవార్ శ్యామ్ రావు తో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిర్ధవార్ శ్యాం రావు, సీనియర్ అసిస్టెంట్ భీమ్ సింగ్, జూనియర్ అసిస్టెంట్ సాయి కుమార్, నాయకులు తుకారం, గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ ను కలసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారికి వారి చాంబర్ లో బుధవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి అభినందలు తెలియజేశారు

## ఆదర్శ పాఠశాలగా బొల్లారం ఉన్నత పాఠశాల : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం





మిగతా 4లో

## నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం



మిగతా 4లో

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు : మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం 12 వార్డు మాజీ కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున యువకులు పాల్గొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని పొన్న రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని పొన్న రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కిష్టారెడ్డి ,శైలేష్ రెడ్డి, సందీప్, వంశీ, అశోక్, సాయి, మరియు పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

# ఏంఏం పటేల్స్ కార్స్ షాప్ ను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ప్రస్తుత తరుణంలో యువత స్వయం ఉపాధి కల్పించుకోవడం సంతోషకరమని టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గురువారం నాడు సదాశివపేట పట్టణ పరిధిలోని మండల రెవెన్యూ ఆఫీస్ పక్కన ఏంఏం పటేల్స్ కార్స్ షాపు ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ య-ువతరం స్వశక్తితో ముందుకు పోవాలన్నారు. షాపులో వచ్చే కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఇలాంటి షాపు ప్రారంభించిన ఎండి మదాసిర్ పటేల్, ఎండి మీర్జా పటేల్ను ఈ సందర్బంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, మార్కెట్కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పెద్దలు మగ్గం పటేల్, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ములిపల్లి సత్యనారాయణ, చాట్ల సిద్దన్న, ప్రభు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడు విశ్వనాథం, కోడూరు శరత్ చంద్ర, కౌన్సిలర్ గుండు రవికుమార్, ఎండి లతీఫ్, కలీం పటేల్, పాషా పటేల్, షకీల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు ప్రభుత్వం : వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్



కొండాపూర్ మేజర్ న్యూస్ : రైతులందరికీ రైతు భరోసానిధులను బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాజు చేయడమే ధ్యేయమన్నారు. రైతుల ఎకరాల భూములకు సంబంధం లేకుండా ప్రతి రైతుకు రైతు భరోసానిధులను జమ చేస్తున్న ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. కొండాపూర్ మండలంలోని ప్రతి రైతులకు బ్యాంకు ఖాతాలో రైతు భరోసానిధులను జమ చేసి సాగుకు అండగా నిలిచిన ప్రభుత్వానికి ధన్యవాదాలని ప్రభుదాస్ తెలిపారు.

# థాయిలాపూర్ రెవెన్యూ సదస్సు





రామాయంపేట మేజర్ న్యూస్ రామాయంపేట మండలం పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ రజనీకుమారి ఫిర్యాదులు స్వీకరించారు. గ్రామంలో సర్వేనెంబర్ 881 ప్రభుత్వ భూమి లో దాదాపు 100 మందికి పైగా రైతులు సాగు చేసుకుంటున్నారు.. కానీ వారికి కొన్ని సంవత్సరాలుగా పట్టా పాస్ పుస్తకాలు మంజూరు కావడంలేదని ఫిర్యాదు అందజేశారు. ఫారెస్ట్, రెవిన్యూ భూ వివాదాన్ని పరిష్కరించాలని వారు తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గౌస్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్ తో పటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సంగారెడ్డి నుండి హరిదాస్ పూర్ బస్సు ప్రారంభం



కొండాపూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి డిపో నుంచి మల్కాపూర్ మల్లేపల్లి చర్ల గోపులారం, తేర్పాల్, హరిదాస్పూర్ తండాల వరకు, ఈ రోజు సంగారెడ్డి డిపో నుంచి ఉదయం 7 00,గంటలకు బస్సులు నడిపేందుకు ఆర్టీసీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినటువంటి ఆర్టీసీ ,D M,ఉపేందర్, మరియు సాయంత్రం,5.00,PM, కు గంటలకు ఆర్టీసీ డిపో నుంచి బస్సు బయలుదేరుతున్న దని తెలిపారు. గత ఐదు సంవత్సరాల ముందు భారీ వర్షాలు కురవడంతో మల్లేపల్లి పెద్ద చెరువు కట్ట తెగి పోవడంతో వాహనాదారులకు ఇబ్బంది ఏర్పడి ఆర్టీసీ బస్సును నిలిపివేయడం జరిగింది. గత ప్రభుత్వం మల్లెపల్లి పెద్ద చెరువు కట్టను మరమ్మత్తు చేయించి మూడు సంవత్సరాలు అవుతున్నది. ఇట్టి విషయాన్ని చర్లగోపులారం తేల్పోల్ హరిదాస్పూర్ తాండవాసులు, చింతా ప్రభాకర్ సంగారెడ్డి శాసనసభ్యులు దృష్టికి తీసుకురావడంతో ఆయన ఎమ్మెల్యే సంగారెడ్డి ఎం ఉపేందర్ గారితో మరియు ఆర్ఎం తో పలుమార్లు మాట్లాడడం జరిగింది. మరియు టి, నిర్మలా జయప్రకాశ్ రెడ్డి T G IIC చైర్మన్ గారికి పలు మార్లు ఆయా గ్రామాల నాయకులు తెలియజేయడంతో, వారు కూడా ఆర్టీసీ డిఎం గారితో మాట్లాడడం జరిగింది. స్థానిక సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ సంగారెడ్డి డిపో నుంచి మల్కాపూర్ చౌరస్తా నుంచి హరిదాసు వరకు బస్సు నడపాలని ఆర్టీసీ అధికారులతో డిఎం తో R M , గారితో మాట్లాడడం జరిగింది. సంగారెడ్డి %ణ వీ%, సంగారెడ్డి నుంచి మల్కాపూర్ చౌరస్తా నుంచి హరిదాస్పూర్ వరకు బస్సును నడిపేలా ఆర్టీసీ అధికారులకు సిబ్బందికి అధికారులకు బస్సు సంగారెడ్డి నుంచి హరిదాస్పూర్ వరకు పాత పద్దతిలో నడపాలని ఆదేశించినారు. సంగారెడ్డి డిపో నుంచి మల్కాపూర్ మీదుగా మల్లేపల్లి చర్లగోపులారం తేర్పాల్ హరిదాస్పూర్ వరకు పాత పద్ధతిలో బస్సు నడపాలని ఆదేశించడంతో ఆర్టీసీ డిఎం ఈరోజు అధికారులకు సిబ్బందికి తెలియజేసి ఈరోజు బస్సును పంపించడం జరిగింది. ఈరోజు ఉదయం 8:30 ఉదయం,గ,కు, చర్ల గోపులారం గ్రామ ప్రజల సమక్షంలో ఆర్టీసీ, బస్సుకు స్వాగతం పలికి డి . ప్రేమానందం ,ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ , మరియు గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ పంచాయతీ సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు,బస్సుకు పూజలు చేసి స్థానిక ఎమ్మెల్యే సంగారెడ్డి చింతా ప్రభాకర్ ఆర్టీసీ డిఎం ఆర్టిసి సిబ్బందికి బస్సు, డ్రైవర్ కండక్టర్ గార్లకు మా గ్రామానికి ఆర్టీసీ బస్సు నడిపినందుకు పంపినందుకు మేము అర్హ వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. బస్సుకు టెంకాయలు కొట్టి, పూజలు చేసి నాయకులకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసి నారు

# ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్యా బోధన..



రామయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడం జరుగుతుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మల్లేశం అన్నారు. గురువారం కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్య పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. అనుభవం గల అధ్యాపకులతో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని సూచించారు. ప్రతి విద్యార్థి పై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాటాలు బోధించడం జరుగుతుందని చెప్పారు. ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు బాల ప్రకాష్, యాదగిరి, స్వామి ఉన్నారు.

# సుతారిపల్లి గ్రామంలో యోగ పై అవగాహన కార్యక్రమం



రామాయంపేట మేజర్ న్యూస్ : ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగ శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామంలో శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో యోగ ప్రోటోకాల్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా యోగ విద్య అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో

## ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి : ప్రిన్సిపాల్ శిరీష




రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణం లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ..Bcom.ca,Bcom, BZC,MZC, MSCS,MPCS కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం ఉందని, ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 23వ తేదీలోపు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేస్తున్నామని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం అందిస్తామని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత చెందిన ఎస్సీ, ఎస్టి, బిసి విద్యార్థినీలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందాలని సూచించారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత



రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.



బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ పార్టీని తన భుజస్కందాలపై వేసుకుని నడిపిస్తున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగరుగుల శ్రీనివాస్,వినోద్ నాయక్,చల్మెటి శివప్రసాద్, గట్కా శ్రీనివాస్ గౌడ్,కొమ్మట ఎల్లం,నాగరాజు,గవ్వల నరేష్, ప్రశాంత్, రాజు,బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రం వారి ఉచిత వైద్య శిబిరం..

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రం డాక్టర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో బిపి,షుగర్, పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మే-రకు గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యగా గ్రామ ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అనురాధ, బాలమణి,ఆశవర్కర్లు అనిత కొమ్మాట బాలమణి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలకు వెళ్లలేని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు

## వెనుకబడిన ఫీజు బకాయిల విడుదలకు డిమాండ్

సంగారెడ్డి మేజర్ న్యూస్: బెస్ట్ అవైలబుల్ ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో పాఠశాల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 20వ తేదీ వరకు పాఠశాలలు తెరిచే పరిస్థితి లేదని కొన్ని యాజమాన్యాలు స్పష్టం చేశాయి. ఫీజు బకాయిల బాదుడు విద్యార్థులపై పడింది. పాఠశాలలు తెరిచిన తర్వాత 6 రోజులు గడిచినా విద్యార్థులకు హాజరయ్యే అవకాశం కలగలేదు.

ఈ నేపథ్యంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మానిటరింగ్ మెంబర్ పంబాల దుర్గాప్రసాద్ గురువారం కలెక్టర్ కార్యాలయంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిడి అఖిలేష్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.154 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని వారు



డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రవీందర్ నాయక్, పద్మ, మంజుల, లక్ష్మమాన్, సంతోష్, బాబులాల్, శ్రీనివాస్, సురేష్, మమత తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ నగర్ కాలనీలో బస్తీ దర్శన్ కార్యక్రమం





రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ లో ఉన్న కాకతీయ నగర్ కాలనీ లో పలు సమస్యలు ఉన్నాయి అని స్థానిక కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్ మరియు వారి కార్యవర్గ సభ్యులు తెలుపడంతో ఈరోజు జలమండలి మేనేజర్ లోకేష్ మరియు వారి సిబ్బందితో కలిసి కాలనీ లో బస్తీ దర్శన్ ఏర్పాటు చేసి పర్యటించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .పర్యటనలో భాగంగా పలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు దృష్టికి తీసుకురావడంతో టీచర్స్ అపార్ట్మెంట్స్,వెంకట్ రావు రోడ్ లో డ్రైనేజీ పైప్ లైన్ పనులు కొరకు గత బస్తీ దర్శన్ లో ప్రతిపాదన పంపించి పనులు మంజూరు చేయించాం అని త్వరలోనే నూతన డ్రైనేజీ పైప్ లైన్ వేయిస్తా అని హామీ ఇచ్చిన కార్పొరేటర్.అలాగే కాలనీ లో చాలా చోట్ల స్ట్రీట్ లైట్స్ సరిగ్గా వెలగకపోవడంతో రోడ్ అన్ని చీకటి మయం అవుతున్నాయి అని,చీకటిగా ఉ



ండడంతో కొన్ని అసాంఘిక కార్యక్రమంలో కూడా జరుగుతున్నాయి అని తెలిపారు,అలాగే రమేష్ బాబు గల్లీ లో ఎప్పటివరకు స్ట్రీట్ పోల్స్ లేవు అని,నూతన స్ట్రీట్ పోల్స్ వేయించి స్ట్రీట్ లైట్స్ వేయించాలి అని కోరగా వెంటనే సంబంధిత ఎలక్ట్రిసిటీ అధికారులతో మాట్లాడి వెంటనే నూతన స్ట్రీట్ పోల్స్ వెయ్యాలి అని ఆదేశించిన కార్పొరేటర్.వారితో కాలనీ వాసులు నరేంద్ర బాబు,ప్రతాప్ రెడ్డి,జిలానీ,వెంకట్ రావు,కృష్ణ రెడ్డి,ఎస్ఎం రవి,రావు రమేష్,ఉమా శంకర్,పాండు రంగం,మనయ్య,ప్రవీణ్,సలాం,మునీందర్,రమేష్,సత్యం తదితరులు.

## ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్, నగరం, గ్రామాలలో గురువారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం చేపట్టి ముగ్గు పోయించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాజిరెడ్డి, గ్రామ కార్యదర్శులు మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, ప్రశాంత్ గౌడ్,హౌసింగ్ ఏఈ సంధ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామచందర్ నాయక్,భాగ్యలక్ష్మి,గూగులోత్ రవి,పాత్లోత్ శంకర్, ధరావత్ విట్టల్,మైపాల్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజ్ పల్లి లో గ్రామంలో ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి తోత్తోల గణేష్ ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులకు గురువారం ఉచిత నోట్ పుస్తకాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మా గ్రామంలో మా పాఠశాల ను కాపాడుకుందాం అనే ఉద్దేశంతో నా వంతు సహాయాన్ని అందించామని. మున్ముందు పాఠశాల ప్రగతి కి అన్ని విధాలా ముందుటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కృష్ణా గౌడ్, ఉపాధ్యాయులు రాజు, గ్రామ కార్యదర్శి రాములు, చంద్రశేఖర్,నరేష్, ఆంజనేయులు,రామచెంద్రం, ప్రభాకర్,శ్రీనివాస్,స్వామి, నరేందర్,మల్లయ్య, లింగం, మహేష్ ,కందూరి,ప్రవీణ్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## దళితుడి పై దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

### -డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



రామాయంపేట మేజర్ న్యూస్ : బచ్చురాజ్ పల్లి కి చెందిన దళితుడైన గాజుల పల్లి స్వామి తన భూమిలోట్రాకర్ తో దున్నుతుండగా అడ్డగించి దాడికి పాల్పడిన తిప్పనగుళ్ళ కు చెందిన నిందితుడైన సహదేవ్ ను వెంటనే అరెస్టు వేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. మంగళ వారం నాడు మెదక్ జల్లా నిజాంపేట్ మండలం బచ్చురాజ్ పల్లి లో దాడికి గురైన బాధితుడు స్వామిని పరామర్శించి వివరాలను డిబిఎఫ్ బృందం తెలుసుకుంది. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ గ్రామం లోని సర్వే నెంబర్ 163,164 లోని 3.30 ఎకరాల భూమి ని తిప్పనగుళ్ళ గ్రామానికి చెందిన బిసి లైన గౌరి రాజయ్య,గౌరి బుచ్చమ్మ ల వద్ద గత 40 సంవత్స రాల కింద భూమిని కొనుగోలు చెశారన్నారు.నాటి నుండి భూమి ని దళితులు సాగు చేసుకుంటు జివిస్తున్నారు.దళితులకు ప్రభుత్వం సైతం పట్టా కూడా జారి చెసిందన్నారు.గత సంవత్సరం నుండి సహదెవ్ అడ్డుకుంటు బెదిరింపులకు పాల్పడుతు దాడి కి గురి చేస్తున్నాడని అన్నారు. బాధితుల పిర్యాదు మేరకు పొలీసులకు పిర్యాదు గా ఒక రోజు తర్వాత ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసు పైన తూప్రాన్ డిఎస్పి విచారణ చేసినందున ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులో నిందితులను అరెస్టు చేసి దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్,గిరిజన నాయకుడు వినోద్, బాధితుడు స్వామి, బాబు, శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలగా బొల్లారం ఉన్నత పాఠశాల

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### - అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం



జిన్నారం మేజర్ న్యూస్:శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలలో అదనపు తరగతులు నిర్మించడంతోపాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం బొల్లారం మున్సిపాలిటీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 37 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో



నిర్మించిన అదనపు తరగతులను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపాలిటీలో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు స్థానిక పరిశ్రమలలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు.వీరి పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో బొల్లారం జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ పాఠశాలలను ఆధునీకరించామని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించడంతోపాటు మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. 25 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ప్రతి తరగతికి పెయింటింగ్, ఫ్లోరింగ్ తో పాటు రంగురంగుల బొమ్మలు, వివిధ శాస్త్రవేత్తల చిత్రాలు వేయించడం జరిగిందని తెలిపారు.విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ఆవరణలో గల క్రీడా ప్రాంగణాన్ని సైతం ఆధునికరిస్తున్నామని తెలిపారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, కోకో, కబడ్డీ కోర్టులను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్నత పాఠశాలలో 975 మంది, ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.

రాబోయే రోజుల్లో పాఠశాలను మరింత అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి, ఆర్వో నర్సింలు, ఏఈ కిష్టయ్య, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఎంపీడీవో అరుణ, మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ



కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వి. హనుమంత్ రెడ్డి, వి.వేణు పాల్ రెడ్డి, గోపాలమ్మ, ప్రభు, సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బీరప్ప, చంద్రయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొత్వాల్ కృష్ణారెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, నాయకులు బి.జైపాల్ రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ



ప్రజా ప్రతినిధులు, హెచ్ఎం మంగీలాల్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు లో పాల్గొన్న

## - జిల్లా కలెక్టర్ కె. హైమావతి



కోహెడ మేజర్ న్యూస్: మండలంలోని సముద్రాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నూతన అర్ఓఅర్ చట్టం భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు.వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని,భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి,తహశీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్,నాయబ్ తహశీల్దార్ దేవేంద్ర,గిర్దావర్ సురేందర్,ఎల్లయ్య సీనియర్ సహాయకులు రాములు,జూనియర్ అసిస్టెంట్ చందు,కంప్యూటర్ ఆపరేటర్ బాలక్రిష్ణ,స్వామి,సర్వే జైపాల్ గౌడ్,రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు•

# భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## తాసిల్దార్ శ్రీనివాస్



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ శ్రీనివాస అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని మహ్మదాబాద్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని తాండాలలోని భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుంచి దరఖాస్తులు రెవెన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ సదస్సులలో భూములకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వీలైన సమస్యలను భూభారతి రెవెన్యూ సదస్సులో పరిష్కరించడం జరుగుతుందని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సిద్ధిరామిరెడ్డి, మహమ్మదాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేందర్. రైతులు పెంటయ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నర్సాపూర్ మేజర్ న్యూస్: నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భారీ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు రాజు యాదవ్, వెంకట్రామిరెడ్డి, నాయకులు మల్లేశం, సురేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం

**- సంవత్సరంలో 60 వేల ఉద్యోగాలు - అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రభుత్వం పై విమర్శలు**

**- టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**

**: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి**

నిరుపేదల సొంతింటి కళ.ను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డిలు అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని 6వ, ఏడవ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గృహ నిర్మాణాలకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క గృహాన్ని కూడా మంజూరు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి నిరుపేదకు విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడంతో పాటు ప్రొసీడింగ్ కాఫీ ఇస్తూ ఇండ్లకు భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల సహకారం కావాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి మాట్లాడుతూ తనకు పదవి ముఖ్యం కాదని ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని అన్నారు. కొందరు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై విమర్శలు చేస్తున్నారని వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చినప్పటి నుంచి 60 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి , మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండలాధ్యక్షులు మల్లేశం, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మన్ రాజ్ యాదవ్, శివంపేట పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేశం,. పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ,.వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నాయకులు రషీద్ నర్సాపూర్ మండలం ఓబిసి సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, మహిళా నాయకురాలు వినోద, నర్సింలు, సుధీర్ కుమార్ గౌడ్, సాగర్, అశోక్ ,మల్లేశం యాదవ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో మౌలిక వసతులు కల్పించాలి

**- అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి - మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం**
**: సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్**



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ 1, 2ల సముదాయాల మౌళిక వసతులు, చేయవలసిన అభివృద్ధి పనులపై తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ ఎం.సంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ శాఖల అధికారులతో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, వనమహోత్సవంలో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ ఎం.సంగారెడ్డి, అధికారులతో కలిసితో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మొక్కలను నాటారు. మొదటగా విద్యకు సంబందించి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల తరగతి గదులు, టీచర్స్, పిల్లల నమోదు, టాయిలెట్స్ తదితర వసతుల గురుంచి డీఈఓ వెంకటేశ్వర్లుతో చర్చించి, మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తిచేసి పాఠశాలలు ప్రారంభించవలసినదిగా ఎంఈఓ పి.పి రాథోడ్ ని ఆదేశించారు. వైకుంఠధామం, బరియల్ గ్రౌండ్ ల ఏర్పాట్లకు స్థల సేకరణకు సంబంధించి రామచంద్రాపురం తహాశీల్దార్ సంగ్రామ్ రెడ్డితో చర్చించి, వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి పంపినట్లయితే మున్సిపల్ అధికారులు పనులు ప్రారంభించాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. డిగ్నిటీ హౌసెస్ అసోసియేషన్లు, కమిటీలు త్వరగా ఏర్పాటు చేసుకొని ఎన్నికల ప్రక్రియ త్వరగా పూర్తి చేయవలసిందిగా హౌసింగ్ శాఖను ఆదేశించారు. మున్సిపల్ నుండి ఇంటి పన్నుల నిర్ధారణ త్వరగా పూర్తి చేయవలసినదిగా, స్ట్రీట్ లైట్స్, స్టాప్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్లు, రేడియల్ రోడ్లలో ఏర్పాటు చేయాల్సిందిగా, డ్రైనేజీ మరమ్మత్తులు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయాల్సిందిగా కమిషనర్ కి సూచించారు. పిల్లల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త అంగన్వాడి సెంటర్లు ఏర్పాటు చేయవలసిందిగా ఐసిడిఎస్ శాఖను ఆదేశించారు. కొత్త ఎస్.హెచ్.జి గ్రూప్ లను ఏర్పాటు చేసి వారి ద్వారా కొత్త రేషన్ షాపులను వెంటనే ఏర్పాటు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్, తహాశీల్దార్ లకు తెలియజేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి సబ్ స్టేషన్, ఫ్లాట్ యజమానులకు గృహజ్యోతి పథకాన్ని అమలు చేయాలని ఆదేశించారు.



బిఎస్ఎన్ఎల్ సిగ్నలింగ్ కమ్యూనికేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలకు మౌలిక వసతుల కల్పన టైంలైన్ లో పూర్తి చేసినట్లయితే గణనీయమైన అభివృద్ధి సాధించవచ్చని అడిషనల్ కలెక్టర్, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, సిడిపిఓ జయరాం, మున్సిపల్ డీఈఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈఈ ఆర్అండ్ బి రమేష్, తహశీసిల్దార్లు సంగ్రామ్ రెడ్డి, రంగారావు, ఎంఈఓ పి.పి రాథోడ్, ఏఈఈలు సాయి మౌనిక, సత్యనారాయణ, శివ శంకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి నిఖిలేశ్వర్, మున్సిపల్ ఆర్ఓ వెంకటరామయ్య, మేనేజర్ అఖిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**✦ గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలోపండ్లు పంపిణీ ✦ ఇందిరా గాంధీ స్టాట్యువద్ద అన్నదాన కార్యక్రమం**
**✦ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి , తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంశారెడ్డి**





గజ్వేల్ మేజర్ న్యూస్ : గురువారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ ను పంపిణీ చేశార వెల్చవరస్తవద్దా? ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారుబడుగు బలహీన లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గజ్వేల్ పట్టణంలోని దేవాలయంలో పూజలు నిర్వహించి కేకు కట్ చేసి. అన్న ప్రసాద వితరణ చేసి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ అన్ని అసమానతలతో పోరాడటం రాహుల్ గాంధీ వ్యక్తిత్వం అన్నారు బడుగు బలహీన అణగారిన వర్గాల పక్షాల నిలబడాలన్నది రాహుల్ గాంధీ దృక్పథం త్యాగం వారసత్వం పోరాటమే ఆయన తత్వం అన్నారు. రేపటి భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ మరియు నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా ఈ రెండు సంస్థల విధివిధానాలు మరియు వ్యూహాలను రూపొందించడంలో రాహుల్ గాంధీ ముఖ్య పాత్ర పోషించారని. 2004 మరియు 2009 రెండు పర్యాయాలు ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కిందన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశవ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జూడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి అన్నారు భారతదేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసి కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి దానికి అండగా నిలుస్తున్న ఏకైక వ్యక్తి యువ కిశోరుడు భవి భారత ప్రధాని రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి ఉ ద్యోగం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశంలో విద్య ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు శ్రమించి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తేవాలని అన్నారు గజ్వేల్ మార్కెట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నరేందర్ రెడ్డి సర్దార్ ఖాన్. , సీనియర్ కాంగ్రెస్ నాయకులుశ్రీనివాస్ రెడ్డి . తూప్రాన్ మండల నాయకులు కొండపాక మండల నాయకులు ములుగు మండల నాయకులు జయపూర్ మండల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అందోల్ మేజర్ న్యూస్ : ఏఐసీసీ అగ్రనేత, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం స్థానిక రాజనర్సింహ కాంగ్రెస్ భవన్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబు, పట్లోళ్ల ప్రవీణ్,రంగ సురేష్, కోరబోయిన నాగరాజు, దుర్గేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిట్యాల మధు, ఖాలీద్, యాదయ్య, నాయకులు గోహేర్ అలీ, రాజశేఖర్, చోటు ఖాన్, అలీ అబ్బాస్, ఉలువల సతీష్, భాస్కర్ లు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి 10 లక్షల సాయం అందించిన జగ్గారెడ్డి




సంగారెడ్డి మేజర్ న్యూస్ :పేదలకు అండగా నిలిచే నాయకుడిగా పేరున్న సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న హరి ప్రసాద్ అనే యువకుడికి గురువారం రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, “పేదవాడికి పెద్ద సాయం కావాలి. కుటుంబంలో ఒకరికి క్యాన్సర్ వచ్చినా, ఆ ఇంటివారి జీవితం గందరగోళమవుతుంది. నా వంతుగా ఎంతైనా చేయాలన్నదే నా భావన,” అన్నారు. వైద్య చికిత్స ఖర్చులకు కొంత ఊపిరి లభించాలన్న ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్టు తెలిపారు.

క్యాన్సర్ బాధితుడు హరి ప్రసాద్ కుటుంబ సభ్యులు జగ్గారెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం అందడంతో వారి కన్నీరూ ఆగలేకపోయింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రవీణ్, స్థానిక కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

జగ్గారెడ్డి చేసిన ఈ సహాయం స్థానికంగా మంచి చర్చనీయాంశంగా మారింది. ప్రజలు ఆయన్ను మానవతా నేతగా ప్రశంసిస్తున్నారు.

## దర్మపూర్ అంగన్ వాడీ కేంద్రంలో గుడ్డు బిర్యానీ



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ప్రస్తుతం అందిస్తున్న ఆహార పదార్థాలను మరింత రుచికరమైన విధంగా వంటకాలు మార్చేందుకే ప్రభుత్వం అమలు చేస్తున్న ఎగ్ బిర్యాని మండలంలోని దర్మపూర్ అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం నాడు గుడ్డు బిర్యానీ ప్రారంభించి చిన్నారులకు మరియు గర్భిణీ స్త్రీలకు రుచికరంగా చేసి వారికి తినిపించడం జరిగిందని అంగన్వాడి టీచర్ మంజుల తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అంగన్వాడి చిన్నారులకు వారానికి ఒకటి రెండు సరైన పిల్లలకు రుచి కోసం ఎగ్ బిర్యానీ పెట్టాలన్న నిర్ణయించింది అందుకని ఇవాళ నుండి అంగన్వాడి కేంద్రం లో ప్రారంభించి రుచికరమైన ఎగ్ బిర్యానీ చేసి చిన్నారులకు తినిపించడం జరిగిందని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ మంజుల, ఆయమ్మ, కమలమ్మ , మరియు చిన్నారులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. కొల్చారం మండలం ఘనపూర్ అంశాన్ని పల్లి కొంగోడు వరిగుంతం సంగాయిపేట్ లో ని లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి, పనులను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రెడ్డి జిల్లా ఇన్చార్జి ఆంజనేయులు గౌడ్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ నియోజకవర్గంలో మొత్తం 3500 ఇళ్లకు గాను ప్రతి ఒక్క ఇల్లు నిజమైన అర్హులకు కేటాయించామని తెలిపారు.

ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఇల్లు అనేది ప్రతి ఒక్క వ్యక్తికి సొంత ఇంటికల అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు. కొంగోడు అంశాన్ని పల్లి వరిగుంతం సంగాయిపేట ఘనపూర్ గ్రామాలలో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ ప్రారంభించిన ఇండ్ల నిర్మాణ పనులుకొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యకులు ఆంజనేయులు గౌడ్ , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, కొల్చారం మండలం అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ సీనియర్ నాయకులు యల్లు గారి శ్రీనివాస్ రెడ్డి గోవర్ధన్ సావిత్రి రెడ్డి తాజా మాజీ సర్పంచ్ గడ్డమీది నరసింహులు ఫహిద్ పాషా అప్పాజీపల్లి ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులు : అదనపు కలెక్టర్ నగేష్



తూప్రాన్ మేజర్ న్యూస్ : ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్య లకు రెవెన్యూ సదస్సు ల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.గురువారం తూప్రాన్, పట్టణంలో భూభారతి రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ నగేష్ .సంబంధిత ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, రెవిన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా అర్జీదారుల సమస్యలను అదనపు కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన తరువాత క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి, తహసీల్దార్, శ్రీనివాస్, ఆర్ ఐ ప్రేమ్ కుమార్, డి. టి పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

- గత కొన్ని సంవత్సరాలుగా అధికారులతో విన్న వించుకున్నా ఫలితం శూన్యం
- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు...వెంటనే స్పందించి సమస్యను పరిష్కారించాలి : మాజీ సర్పంచ్ రాజేందర్, వెల్మకన్న గ్రామస్తుల డిమాండ్



కౌడిపల్లి మేజర్ న్యూస్: ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ మండలంలోని వెల్మకన్న గ్రామస్తులు గురువారం నాడు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. వివరాల్లోకి వెళితే కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామ శివారులో ఉన్న 447సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయం లిఖిత పూర్వకంగా సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం లేదని గత పది సంవత్సరాలుగా సంబంధిత అధికారుల వద్ద మొర పెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ తో పాటు వెల్మకన్న గ్రామస్తులు కలిసి గురువారం నాడు ధర్నా దిగారు. వెంటనే స్థానిక తహశీల్దార్ స్పందించి చర్యలు తీసుకోనీ వెల్మకన్న గ్రామానికి న్యాయం చెయ్యాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పొందిన అసైన్డ్ పట్టాను వెంటనే రద్దు చెయ్యాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట డిమాండ్ చేయడం జరిగింది.

సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ ఆంజనేయులు వారికి నచ్చచెప్పి తప్పకుండా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి తగు చర్య తీసుకుంటానని నిజంగా అక్రమంగా అసైన్డ్ భూమి పైన పట్టా పొందినట్లైతే పై అధికారులకు నివేదిక సమర్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఎంపీటీసీ సర్దన కిషన్, మాజీ సర్పంచ్ గంగాగౌడ్, మాజీ వార్డ్ సభ్యులు రమేష్, అశోక్ గ్రామస్తులు రాకేష్, వినోద్, రాజు, నర్సింలు , యేసు, మనోహర్, మహేష్, శ్రీనివాస్, పోచయ్య, ముకేష్, సతీష్, శ్రీధర్, భిక్షపతి, ప్రభాకర్, దుర్గ్యా, మల్లేశం, మహేశ్వరి, సుజాత, అంజయ్య, మనోహర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మరియు శ్రీ స్వామీ వివేకానంద యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు

## : బొల్లారం మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో వందరోజుల ప్రణాళిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గురువారం 18వ రోజు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై జనాలకు కమిషనర్ పి. మధుసూదన్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ అవగాహన కల్పించారు. వెజిటేబుల్ మార్కెట్లో వ్యాపారుల వద్ద నుంచి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని ఇకపై మున్సిపల్ నుంచి ఇచ్చే ప్లాస్టిక్ రహిత కవర్లను వాడాలని స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ వో నర్సింలు, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఏఈ కిష్టయ్య, వార్డు ఆఫీసర్లు, స్నేహ, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారస్తులు, స్థానికులు, పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేస్తున్న వట్టిపల్లి పోలీసులు



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ జతియా రహదారి 1 61 హైవే, ఐబి అల్లాదుర్గం నుండి, మెటల్ కుంట వైపు వెళుతున్న వాహనాలను, వట్టిపల్లి పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా, ఎస్సై, లక్ష్మీకాంత్ రెడ్డి, సిబ్బంది మాట్లాడుతూ, లైసెన్స్ లేకుండా, హెల్మెట్ ధరించకుండా ,ఫిట్నెస్ లేకుండా, ఇన్సూరెన్స్ లేకుండా, ద్విచక్ర వాహనాలు నడపరాదన్నారు. 18 సంవత్సరాలు నిండని వారు, వాహనాలను నడపరాదు అన్నారు. పై నిబంధనలు పాటించకుండా బండ్లు నడిపితే చాలానా ,ఫైన్ ,విధిస్తామన్నారు. హెల్మెట్ ధరించకపోవడం చేత, యువత ఎక్కువ ప్రాణ నష్టం జరుగుతుందన్నారు . తల్లిదండ్రులు పిల్లల విషయంలో, వాహనాల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఆటోలలో పరిమితి మించి జనాలను ఎక్కించుకుపోవడం ప్రమాదకరము అన్నారు. మాదకద్రవ్యాలు, గంజాయి, ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యము ,మితిమీరిన లోడు, తీసుకపోరాదు అన్నారు. ప్రజల రక్షణ మా బాధ్యత ,అందుకు ప్రయాణికులు, వాహనదారులు సహకరించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో, ఎస్సై ,లక్ష్మీకాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# టిపిసిసి ఉపాధ్యక్షులు పి సంగమేశ్వర్, ఆత్మ కమిటీ అధ్యక్షులు కచూర్ రావు

## ,గార్లకు వట్పల్లి మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మాన కార్యక్రమం

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్: వట్టిపల్లి మండల కేంద్రంలో ఆర్ఎస్ గార్డెన్ లో, టిపిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, ఆత్మ కమిటీ అధ్యక్షులు కచూర్ రావు గారలను, మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించినారు . మరివెల్లి గ్రామంలో పుట్టి పెరిగిన సంగమేశ్వర్ ,గ్రామ సర్పంచ్ గా, స్కోర్ డైరెక్టర్గా, స్కోర్ చైర్మన్గా, ప్రముఖ వకీలుగా, అంచెలు అంచెలుగా ఎదిగి,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా నియమించబడడం సంతోషించదగ్గ విశేషం. ఎన్ కచూర్ రావు,మేడికుంద గ్రామంలో పుట్టిపెరిగి ,అధ్యాపక వృత్తి చేపట్టి, ఆత్మ కమిటీ చైర్మన్గా నియమించబడడం గొప్ప విశేషం. సంగమేశ్వర్ మాట్లాడుతూ, ప్రజల మనిషిగా ప్రజలకు సేవ చేయడం మండల అభివృద్ధికి తోడ్పడంనా కర్తవ్యం అన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ తోడ్పడుతు ,అందుబాటులో ఉంటాను అన్నారు. కచూర్ రావుమాట్లాడుతు, నాయకులు అనేవారు ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల కష్టాలు తీర్చాలన్నారు .రమేష్ జోషి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వరును, ఆత్మ కమిటీ చైర్మన్గా ఎన్ కచూర్ రావు ను నియమించినందుకు, మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి, నాయకులు ,కార్యకర్తలు ధన్యవాదములు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ పత్రివిటల్. ఎక్స్ జెడ్పిటిసి జానయ్య , ఎక్సె సర్పంచ్ పి సంగారెడ్డి, పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

